

# పరిపక్వం

సి. ఉమాదేవి

"మాస్టారూ"... నెమ్మదిగా పిలిచారెవరో!

ఊహూ సత్యానందంగారికి వినపడి నట్లులేదు తనలో తానే నవ్వుకుంటూ, ఆశ్చర్యపోతూ చదువుకుంటున్న ఆయనకు ఆ పిలుపు వినపడకపోవడంలో వింతేమీ లేదు. ఒక దోపిడీ జరిగిన వైనాన్ని చదివి ఆశ్చర్యము, నవ్వుకోవడానికి పోలీసుల కళ్ళుగప్పి పరారైన దొంగ కథాకమామీషు! ఇవన్నీ రసానుభూతితో ఆస్వాదిస్తున్న సత్యానందంగారికి 'మాస్టారూ' అని బిగ్గరగా వినపడేసరికి తటాలున తల పైకెత్తి కళ్ళ కున్న అద్దాలు తీసి పక్కనపెట్టి మరొకసారి రిక్కించి వినసాగారు లేవడానికి బద్ధకిస్తూ. ఈసారి పిలుపు కాదు, తలుపు చప్పుడయింది దబదబమంటూ.

'అమ్మయ్యో!' తప్పదు. అప్పుడే నడుం వాల్చిన భార్యకు నిద్రాభంగమవుతుందని, అలవాటుగా భుజాన వున్న కండువాను తీసి విదిల్చి వేసుకుని, పరుగులాంటి నడకతో వేగంగా వెళ్ళి తలుపు తీశాడు 'ఆగంతకుడెవరా?' అని చూస్తూ. ఈ మధ్యనే చత్వారం వచ్చినా అక్షరాలు తప్ప మనుషులను బాగానె పోల్చుకోగలుగుతున్నాడు సత్యానందం మాస్టారు.

"ఎవరు? నువ్వటోయ్ రాజారావ్! రా రా" అని ఆప్యాయంగా పిలుస్తూ, కాస్త గొంతు తగ్గించి–

"అయ్యో, ఎండనబడి వచ్చావు. ఇదిగో ఈ మంచినీళ్ళు తాగు." గబగబా కూజాలోని నీళ్ళు ఒంపి ఇచ్చాడు.

మాస్టారి ఇల్లు చిన్నప్పుడు చూసిన గుర్తు తప్ప మరేం గుర్తు లేదు రాజారావుకు. మారిన రోడ్డు, మారిన ఇండ్లు! ఇంటి చిరునామా వెతికి వెతికి దొరకబుచ్చుకునేసరికి భోజనాల వేళ దాటి మధ్యాహ్నం రెండు గంటలు అయింది.

"భోంచేశావా నాయనా" ఆప్యాయంగా అడిగిన సత్యానందానికి.

"ఊ భోంచేస్తాను" అని నాలిక్కరుచుకుని, "ఆ ఆ భోంచేశాను" అని సర్దుకున్నాడు రాజారావ్.

"భలేవాడివోయ్, మా అబ్బాయితో కబుర్లు చెప్తూ మాతోనే భోంచేసేవాడివి. ఇంతకీ అబ్బాయికోసమేనా వచ్చావు? క్యాంపుకెళ్ళాడు కదయ్యా అనుకోకుండా" అంటూ, అతిథికి, అభ్యాగతికి ఏది గతి? ఇక తప్పదు అన్నపూర్ణను లేపాలి, భోజనానికి ఏర్పాటు చెయ్యమని అనుకున్నాడు సత్యానందం మాస్టారు.

## పుస్తకాలు


# "ఖజురాహో"

గ్రంథం ఖరీదు రూ. 100/- (సామాన్య ప్రతి)

గ్రంథకర్త : డా॥ సి.వి. కొండయ్య

ప్రతులకు : అన్ని విశాలాంధ్ర కేంద్రాల నుండి లేదా రజనీగంధ పబ్లికేషన్స్, 402, డ్రీమ్ హోమ్ అపార్ట్‌మెంట్, 3-23 హనుమాన్ నగర్, చైతన్యపురి, హైదరాబాద్ - 500 060 నుండి పొందవచ్చు.

**ప్రతులు కావలసినవారు ముందే మూల్యమును ఎం.ఓ. ద్వారా పంపితే, గ్రంథాన్ని రిజిస్టర్డు పోస్టు ద్వారా పొందగలరని రచయిత తెలుపుతున్నారు.**




గతంలో ప్రముఖ వారపత్రిక 'ఆంధ్ర భూమి'లో ధారావాహికంగా వెలువడిన చారిత్రక నవల "ఖజు రాహో". ఆద్యంతం పాఠకుల్ని అలరించిన ధారావాహిక. కొన్ని మార్పులతో సర్వాంగ సుందరంగా నవలగా రావటం హర్షించదగ్గ విషయం. శ్రీయుతులు రావూరి భరద్వాజగారు, వేటూరి సుందరరామ మూర్తిగారు, చారిత్రక నవలా సామ్రాట్టు ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాదుగారు, సినిమా రచయిత యదవల్లి శాస్త్రిగారు ముందు మాట రాయగా, తర్వాత పాఠకుల ప్రశంసలు కూడా గ్రంథంలో చోటు చేసుకోవటం విశేషం. చివరగా ఇచ్చిన ఖజురాహో చిత్రాలు, మేటర్‌కు నలువైపులా అల్లుకున్న కొందరి చిత్రకారుల బొమ్మలు ప్రత్యేక ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్నాయి.

అసలు ఖజురాహో అన్నది ఒక యాత్రా స్థలమని, అది అందరూ చూడతగినది కాదన్న అపోహ చాలామందిలో ఉండటం, అది ఆంధ్రకే కాదు, దక్షిణదేశానికి సైతం చెందినది కాకపోవటం వల్ల ఖజురాహో సుప్రసిద్ధ శిల్పకళా క్షేత్రమై వుండి కూడా మనవారికి చాలామందికి తెలియదు. అలాంటిది ఆంధ్ర పాఠకులకు ప్రపంచ ప్రసిద్ధికెక్కిన ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన ఖజురాహో ప్రేమ శిల్పకళా క్షేత్రాన్ని తనదైన ప్రత్యేక శైలితో కళ్ళకు కట్టినట్టు డా॥సి.వి. కొండయ్యగారు చూపించడం ఎంతేని అభినందనీయం. ఏపుగా ఎక్కడో పెరిగిన మొక్క, మరెక్కడో తన ఫలాలను గుమ్మరించినట్టు ఎక్కడో ప్రభాసించే ఖజురాహో శిల్ప సౌందర్యాన్ని మన ఆంధ్రులకు తాజాగా, సజీవంగా అందించటం ప్రశంసనీయం.

ఇక్కడ గమనించదగ్గ విషయమేమిటంటే "ఖజురాహో" నవల ఒక్కసారి చదివి, ఎక్కడో గిరాటు వేయతగిన రచన కాదు. మాటి మాటికీ చదివి ఆలోచింపచేసే రచన ఇది. పునర్జన్మను తాకుతూ, ఇప్పుడున్న జన్మను సార్థకం చేసుకోవాలని ఈ రచన పరోక్షంగా చెబుతోంది.

శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాదు వారి స్క్రీనింగ్ కమిటీ, "ఖజురాహో" గ్రంథాన్ని గుర్తించి 2004 సం॥కి గాను, రచయితకి కొంత ఆర్థిక సహాయాన్ని అందించింది.

ఒక మంచి పుస్తకం, ఓ మంచి మిత్రుడితో సమానమన్నారు. శ్రీ వేటూరిగారు చెప్పినట్టు వేడితోపాటు, వెలుగును కూడా పొందగోరు వారు తప్పకుండా "ఖజురాహో" చదవాలని తమ అభిప్రాయాన్ని "మున్నుడి"లో తెలపటం గమనార్హం. ప్రతి సాహితీవేత్తా కొని భద్ర పరుచుకోవలసిన పుస్తకం ఇది.

**- నారాయణ.జె.**

అనుకోవడం ఆలస్యం "అన్నపూర్ణా' అని పిలవనే పిలిచాడు. మాటల సవ్వడికి మెలకువ వచ్చీరాని స్థితి నుండి దిగ్గున లేచింది అన్నపూర్ణ తన అవసరమేదో లేనిదే పిలవరనుకుంటూ.

"ఆహా ఏం లేదు. మన రాజారావొచ్చాడు. కాస్త చల్లని మజ్జిగ వున్నాయేమోనని" నసుగుతూ అన్నాడు సత్యానందం.

అన్నపూర్ణ ముఖం నిండా నవ్వు అలముకుంది.

"భలేవారండి, 'కాస్త భోజనం సంగతి చూడు' అని చెప్పడానికి బదులు మజ్జిగంటున్నారే? అయ్యో, ఇంతకీ మజ్జిగ లేవండి, ఇప్పుడే పాలు కలిపేశాను పెరుగులో తోడుకుంటాయని" నొచ్చుకుంటూ అంది అన్నపూర్ణ.

"మజ్జిగ సంగతి నే చూస్తాగానీ,కాస్త భోజనం సంగతి నువ్వు చూడు పూర్ణా. రాజా మరీ సిగ్గుపడిపోతున్నాడు" అంటూ.

"పెద్ద ఉద్యోగంలో వున్నా నువ్వు మా చంద్రంతో చెడుగుడు ఆడిన ఆనాటి రాజావే బాబూ" అని ఆప్యాయంగా రాజారావు భుజం నొక్కి వదిలి చెప్పుల్లో కాళ్ళు దూర్చాడాయన.

"మాస్టారూ ఇంత ఎండలో!" రాజారావు వారించబోయాడు.

"ఎంత? ఇదిగో ఒక్క ఐదు నిమిషాలు. ఈ సందు చివర పార్లర్‌లో పెరుగు దొరుకుతుంది" గొడుగు విప్పదీస్తూ కార్యోన్ముఖుడయ్యాడాయన. భార్య అందించిన స్టీల్ క్యాన్ తీసుకుని 'పన్నెండుకు ఎక్కడో కాస్త మింగిరాక సరిగ్గా రెండు గంటలప్పుడు వృద్ధ దంపతులిద్దరికీ కష్టం కలిగిస్తున్నానే' అని బాధపడుతూ.

"మీరెందుకు మాస్టారూ, నేను వెళ్తాను" అన్నాడు రాజారావు.

తన చేతిలో క్యానందుకోబోయిన రాజారావును మృదువుగా వారిస్తూ, "వద్దయ్యా ఇప్పుడే ఎండలో వచ్చావు. ముఖమంతా చూడు ఎలా కందగడ్డలా మారిందో. బహుశా నా కొంప కనుక్కోవడం నీకు కష్టమయినట్లుంది."

"అదేంటిమాస్టారూ, నాకే దారి సరిగా గుర్తురాలేదు" తన జ్ఞాపక శక్తితో ఐ.ఎ.యస్.ను అవలీలగా అందుకున్న రాజారావు సంజాయిషీగా అనబోతుంటే.

"ఇక కదిలి వెళ్ళండి. అన్నం సరిపడా

వుంది. కాస్త పప్పు వేస్తాను కుక్కర్‌లో. త్వరగా అవుతుంది. అలాగే కాస్త నెయ్యి కూడా పట్రండి ఆవకాయలోకి" పురమాయించింది అన్నపూర్ణ. తను తిరిగిన ఇల్లు, ఆడుకున్న ఇల్లు, తాను దాక్కున్న గదులు, తాను ఎక్కాలు వల్లెవేసిన అరుగు.

"రా బాబూ, నువ్వు ముఖం కదుక్కుందువు గాని, మాస్టారు వచ్చేస్తారులే. భోజనం ఏర్పాటు చేయాలని నిద్రకళ్ళను మరోమారు చన్నీళ్ళతో కదుక్కుని అనుకోని అతిథికి వంట, వడ్డన చూడ్డానికి హడావిడిగా వంటింట్లోకి జారబడింది అన్నపూర్ణ.

ఇక తప్పదన్నట్లు బాత్రూంలోకి జొరబడ్డాడు రాజారావు. చంద్రం కూడా లేడు. తను వచ్చిన పని ఏమవుతుందో? అసలవుతుందో, లేదో? అనుకుంటూ చల్లని నీళ్ళతో తనివి తీరా ముఖం కదుక్కుని ఎదురుగానున్న అద్దంలో క్రాపు సరిచూసుకున్నాడు.

ఎక్కడ నుండి గమనించిందో అన్నపూర్ణ, "దువ్వెన పక్కనే ఇటుకల మధ్య వుందయ్యా" అని అంటే దానర్థం ఓ నిమిషందాకా అర్థం కాలేదు రాజారావుకు.

అప్పుడు చూశాడు బాత్రూం నాలుగు మూలలా!

అద్దం పక్కనే పెచ్చులూడిపోయిన గోడ. సిమెంటు లేక ఇటుకలు బయటపడ్డాయి. రెండు ఇటుకల మధ్య ఓ చిన్న దువ్వెన భద్రపరచబడి వుంది పురావస్తుశాలలోలా! గోడ బరుక్కుంటూ, ఇటుక ఒరుసుకుంటూ కాస్త ఇబ్బందిగానే వున్నా దువ్వెనను ఒడుపుగా లాగి తల దువ్వుకున్నాడు. 'నిజమే' కాస్త అలసట తీరినట్టనిపించింది అనుకున్నాడు.

"బాత్రూం అంతా తడిగా నెమ్ము వాసన వేస్తోంది. పైగా చీకటిగా వుంది. జారిపడితే"

"అమ్మో! ఇంకేమైనా వుందా, మొన్ననే ఉద్యోగంలో చేరాడు తను ఆ పైన పెళ్ళి!"

జాగ్రత్తగా అడుగులో అడుగు వేసుకుంటూ హాల్లోకి వచ్చి వూపిరి పీల్చుకున్నాడు రాజారావు.

అప్పుడే వచ్చాడేమో గొడుగు ముడిచి పక్కకు పెట్టి నుదుట పట్టిన చెమట తుడుచుకుంటూ భార్యకు పెరుగు, నెయ్యి అందిస్తున్నాడు సత్యానందం.

"ఇప్పుడే పప్పు మెదిపి పోపు పెట్టాను. మీరూ కూర్చోండి అబ్బాయికి తోడుగా" నెయ్యి కరిగించి, కరివేపాకు వేసి చిటపటలాడిస్తూ అంది అన్నపూర్ణ. కరివేపాకు వేసిన నెయ్యి, ఆవకాయ, ముద్దపప్పు అన్నంలో కలిపి తింటుంటే తానంతవరకు మరచిన ఆకలిని గరిటతో కలియబెట్టి తోడినట్టయింది. మొహమాటం లేకుండా అన్నపూర్ణమ్మ పళ్ళెంలో నుండి ఆవకాయ ముక్కను తీసుకుని పరిగెత్తిన తన చిన్నతనం గుర్తుకొచ్చి రాజారావుకు, నవ్వు గొంతులో సుళ్ళు తిరిగింది. ఒక్కసారిగా పొలమారింది రాజారావుకు.

"అయ్యో! గొంతుక ఆరిపోయిందేమో, కాస్త మంచినీళ్ళు తాగు నాయనా" చటుక్కున గ్లాసం దించింది అన్నపూర్ణ. ఆమెలో మరణించిన తన తల్లి కనబడి కన్నులు చెమర్చాయి రాజారావుకు. ఆప్యాయంగా తలమీద తట్టి గ్లాసులో మరిన్ని నీళ్ళు పోసిందామె.

"మీరు కాస్త మజ్జిగ పుచ్చుకోండి" రాజారావుకు పెరుగు వడ్డిస్తూ భర్తకు మజ్జిగ గ్లాసం దించింది అన్నపూర్ణమ్మ.


"అబ్బ! ఈ మాట ఎప్పుడెప్పుడంటావా అని చూస్తున్నాను" అని నవ్వుతూ గ్లాసందుకున్నాడు సత్యానందం.

చల్లని పెరుగు కడుపులో పడ్డాకగాని జఠరాగ్ని చల్లారలేదు రాజారావుకు.

"కాస్త నడుం వాలుస్తావా, అబ్బాయి రాత్రికైనా వస్తాడో, రాడో, సాయంకాలం అలా శేషుగారింటికెళ్ళొస్తాం. నాకన్నా వివరాలు ఎక్కువగా అతనికే తెలుసు. ఇంటి గురించి ఏవైనా సందేహాలుంటే అతడినే అడగవచ్చు" ఏదో చెప్పాలన్నట్లుగా చెప్తున్న సత్యానందాన్ని తెల్లబోయి చూశాడు రాజారావు. "ఇల్లు పాత బడిపోయింది. ఏ కీలుకాకీలు విడిగొట్టినా విలువలేని వస్తువుల్లా బయటపడతాయి తలుపులు, కిటికీలు ఇత్యాదులన్నీ! ఒకటా, రెండా యాభై లక్షలు. ఆ ఉత్సాహం కొంచెమైనా వున్నట్లు లేదు అయనలో. తాను ఢిల్లీ నుండి వచ్చింది శేషు మామయ్యగారింటికెళ్ళి ఆరాలు తీయడానికా! హైదరాబాదులో పోస్టింగ్ వచ్చేలోపు తండ్రి తనకు అప్పజెప్పిన పని, తప్పదనుకుని వచ్చాను. అదీ చంద్రం రమ్మన్నాకే!"

"అదేంటి మాస్టారూ, పితృసమానులు మీరు. మీరు చెప్పిన ధర ఇస్తాను. నాన్న తాను రాలేక నన్ను తొందరచేస్తే కాదనలేక వచ్చాను. చల్లకొచ్చి ముంత దాయడమెందుక్కాని, మాస్టారూ మా కాబోయే మామగారు బిల్డరు. హైదరాబాద్‌లో మంచి ఏరియాలో స్థలం లేదా ఇల్లు కొని అమ్మాయి పేర రిజిస్టర్ చేయిస్తే యాభై దాకా ఇస్తామన్నారని నాన్న సంబరం."

మరుభూములు, మరుగు భూములు కూడా అమ్ముడయిపోతున్నాయి. లేకపోతే కబ్జా అయిపోతున్నాయి. ఆత్మీయంగా కట్టుకున్న ఇండ్లు బాంబులు పెట్టి పేల్చినట్లు నేలకొరిగి వాటిస్థానే డబ్బుతో పేర్చినట్లు ఎదిగిన ఆకాశ హర్మ్యాలు చూసి రాజారావు తండ్రి ఆశపడటంతో రాజారావుకు తండ్రి చూసిన సంబంధం ఖాయమవుతుందేమో అనిపించింది. తనవంతు కృషిగా హైదరాబాద్‌కు రాక తప్పలేదు.



అదీకాక, చంద్రం జాబు కూడా వచ్చింది. "ఇల్లు అమ్మేయాలి. పాతబడుతోంది. నాన్నకు కొంచెం కష్టంగానే వుంది. ఒప్పుకునేటట్లు లేరు. ఆయనను కన్విన్స్ చేసి ఇల్లెవరికైనా అమ్మిపెట్టమని" సరిగా తనకు వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లయింది. అనుకుని నాన్న తననిక్కడికి పంపించారు.

"కాలం మారింది. మీరు మారి వుంటారనుకున్నాను. మీరేదో నొచ్చుకుంటున్నట్లు తోస్తోంది. ఇన్నాళ్ళకింత డబ్బు కళ్ళ చూస్తామన్న ఆనందంతో వుంటారనుకున్నాను."

రాజారావు మాటలతో రసాయన చర్యలో సహకరించని కేటలిస్ట్‌లా, అభివృద్ధికి మోకాలడ్డిన దోషిలా, అధమాధమం గడ్డివాముకాడ కుక్కలా తనను తాను రకరకాల రూపాలతో గుర్తించుకోనారంభించాడు సత్యానందం. తాను నాటిన కొబ్బరిచెట్టు వీస్తున్న గాలికి కూడా ఆయనకు ముచ్చెమటలు పోస్తున్నాయి. ఆయన వాలకం చూసి తాను అనవసరంగా ఎందుకొచ్చానా అని మధనపడిపోసాగాడు రాజారావు. సత్యానందంగారి అభిప్రాయం, అంగీకారం బయటపడితేగాని తాను ముందుకు కదలలేనన్నది చెప్పకనే చెప్పినట్లయింది. మనసులోనే తండ్రిని విసుక్కోసాగాడు రాజారావు.

స్థితప్రజ్ఞత, సమయస్ఫూర్తి మూసపోసిన వ్యక్తి సత్యానందం. అందుకే ముందుగా తేరుకుని "పదవోయ్ కాసేపలా విశ్రమించు. సాయంత్రమలా వెళ్దాం" అన్నాడు.

"అలా" అంటే శేషు మామయ్యగారింటి కేనేమో" అనుకుంటూ, "సరే మాస్టారూ, మీరు ఆలోచించండి" తన బాధ్యత తీర్చుకున్నట్లు చిన్నగా అన్నాడు రాజారావు.

సాయంత్రం పొద్దుపోయినా లేవలేదు సత్యానందం. "తనకా టైము చాలదు, చంద్రం వచ్చేదాకా ఆగలేదు" అటూ ఇటూ పొర్లడమే కానీ నిద్రపోలేదు రాజారావు. వడిలినట్లున్న సత్యానందంగారి ముఖమే రాజారావును వెన్నాడుతోంది. చూసి చూసి సత్యానందం లేవకపోయేసరికి శేషుగారింటికి చిన్నగా బయలుదేరాడు రాజారావు. అట్టే కష్టం లేకుండానే ఇంటిని కనుక్కోగలిగాడు. కారణం చంద్రంతో కలిసి నీళ్ళు నింపిన మామిడి మొక్క, ఆ మొక్క ఈనాడు పెద్ద చెట్టయి ఫలభారంతో వినమ్రంగా కనిపించింది. "ఎంత చిన్న చెట్టుగా వుండేది?" ఆశ్చర్యపడ్డాడు రాజారావు. "మారాకు వేసినప్పుడల్లా చప్పట్లు చరిచి నీళ్ళు బాగా పోస్తే మొక్క మునిగి చచ్చిపోతుందని కేకలేసేవాడు శేషు మామయ్య" అనుకుంటూ చిన్నప్పటి బెరుకు పోలేదేమో.

"శేషయ్యగారూ" అని నమ్రతగా పిలిచాడు.


"రా రా రా" రాజారావు వచ్చాడు కాత్యాయనీ" ఇంట్లో నుండే గట్టిగా బదులు పలుకుతూ వచ్చాడు శేషయ్య. ఆ రంకెలు, గాండ్రింపులు ఏమాత్రం తగ్గినట్లు లేదు. మనసులోనే నవ్వుకుంటూ నమస్కరించాడు రాజారావు.

"ఏమిటి విశేషాలు?" ఏదో విశేషమే ఉంటుందన్న భావన ధ్వనిస్తూ అడిగాడు శేషయ్య.

"అసలే టైమ్ తక్కువ. పైగా విజయవాడలో కొన్ని పనులున్నాయి. రాత్రికి చివరి బస్సయినా అందుకోవాలి. ఈ ఇంటి బేరం సెటిలయితే ఇటు నాన్నకు, అటు పిల్లనిచ్చే మామగారికి సంతుష్టి. తనకీ బరువైన బాధ్యత తండ్రి ఎందుకప్పగించాడో అర్థమయింది. పరిష్కారాలు దొరకని సమస్యలకు కూడా తాను పరిష్కారం చూపి మంచిపేరు సంపాదించుకున్నాడు. బహుశా ఇదే కారణమయితే తానెంత త్వరగా ఓ నిర్ణయానికొస్తే అంత మంచిది" అనుకుంటూ.

ఇదీ భారతదేశం

# మనదేశపు పురోగతి



ఈ మధ్య లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వారు తాము చేసిన సర్వే ఫలితాల ఆధారంగా అన్నిరంగాలలో మనదేశపు పురోగతిని గురించి చర్చిస్తూ ఒక రిపోర్టు విడుదల చేశారు. అందులో నుంచి సేకరించిన కొన్ని విషయాలు :

1. మనదేశపు జనాభా ప్రస్తుతమున్న 100 కోట్ల నుండి 2050 నాటికి 150 కోట్ల స్థాయి అందుకుంటుంది. కానీ గత 60 సంవత్సరాలలో మన జనాభా మూడింతలు పెరగటంతో పోల్చి చూస్తే ఈ పెరుగుదల తక్కువనే చెప్పాలి.

2. 1990 లో దారిద్ర్యం తగ్గుదల, అక్షరాశ్యత పెరుగుదల సూచించాయి. కానీ ఈ శుభ సూచకాలు దేశమంతా ఒకే స్థాయిలో లేవు. బీహారు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఒరిస్సా రాష్ట్రాలు మనదేశంలో 5 పెద్ద బీద రాష్ట్రాలుగా వున్నాయి. అయితే ఆర్థిక స్వేచ్ఛావిధానం (ఎకనామిక్ లిబరలిజేషన్) రాజస్థాన్‌కి మేలు చేసిందనే చెప్పాలి.

3, ఈ 5 రాష్ట్రాల జనాభా మనదేశంలో నున్న జనాభాలో 45 శాతం, దరిద్రంలో 56 శాతం కలిగి ఉంటాయి.


4. బర్త్ కంట్రోలు విధానాలని నిర్దుష్టంగా అమలుపరుస్తున్న కేరళ, తమిళనాడులలో స్కూలుకి వెళ్ళే పిల్లల సంఖ్య తగ్గుముఖం పడుతూంటే బీహార్‌లో వీరి సంఖ్య 2025 వరకూ పెరుగుతూనే ఉంటుంది.

5. వాతావరణ కాలుష్యం దేశానికి ఒక పెద్ద సమస్యగా తయారయింది. భూమి, గాలి, నీళ్ళు కాలుష్యానికి గురి అవుతున్నాయి. వీటిని ఎదుర్కొని జయించిన ఉదాహరణలు లేకపోలేదు. ఢిల్లీ నగరంలో సిటీబస్సులలో డీజెల్ బదులు కంప్రెస్డ్ నాచురల్‌గాస్ (సిఎన్‌జి) ఉపయోగించడంతో నగరంలో కాలుష్యం చాలావరకు అదుపులోకి వచ్చింది. కానీ ఈ పద్ధతి దేశంలో ఇంకే నగరాలలోనూ ప్రవేశపెట్టలేదు.

6. నీటి ఎద్దడి మీద ఇంతవరకూ దేశవ్యాప్తంగా చేసిన రకరకాల సర్వేలు తేల్చినదేమంటే మనదేశంలో మనకి కావలసినంత నీరు పుష్కలంగా ఉన్నదని, నీటి ఎద్దడిని మేనేజి చెయ్యటం మనకి సాధ్యమైన పనే అని. కానీ ఇప్పుడు మనకి ఉన్న రాజకీయ నాయకత్వం, పరిస్థితులు విషమించకముందే మేల్కొని తగిన కార్యక్రమాలు చేపడతారా అనేదే ప్రశ్న.

– వి.కె. మోహన్

# వెలుగురేఖలు



నరకాసుర సంహారముతో
ముల్లోకాలకు విముక్తి లభించె
దుష్టశిక్షణకై శిష్టరక్షణకై
శ్రీకృష్ణ రూపాన అవతరించె
నీ కరుణా కటాక్షాలు మాపై వర్షించె
సంధ్యా సమయాన దీపకాంతులు
శోభించె
అంధకారాన్ని తొలగించాలని
శాంతిసుమాలు విశ్వమంతా
విరబూయాలని
అతివలు దీపాలు వెలిగించే
శుభతరుణం
అమ్మవారి దర్శన ౦ భక్తులకు
ముక్తిప్రదం
టపాకాయలు కాల్చటం
మన సంప్రదాయానికి నిదర్శనం
అంబరాన తారాజువ్వల కాంతి హేల
చిన్నారుల హృదయాలలో ఆనందవేళ
దద్దరిల్లే బాణాసంచా ధ్వనులు
శబ్ద కాలుష్యానికి ప్రత్యక్ష సాక్ష్యాలు
గిరగిర తిరిగే భూచక్రాలు
ధనవంతుల విశేష జాతక చక్రాలు
ఉన్నవారికి నేడు దీపావళి పండుగ
లేనివారికి అది ఎప్పుడూ ఎండమావే
ఈ భువిలో వెలిగే ప్రతి దీపం
కావాలి మనకు ఓ ఆశాకిరణం
వెలుగురేఖలు జగాన ఉదయించాలి
మానవత్వం మనందరిలో
ఉప్పొంగాలి
వెలిగే దీపాలు మన భావిజీవితాల
ప్రగతి బాటకు శుభసంకేతాలు
జ్ఞాన జ్యోతిని ప్రసాదించె ఈ దీపావళి
పరబ్రహ్మ స్వరూపమే ఈ దీపాల
తారావళి

– తంగెళ్ళ పాండురంగశర్మ


"ఏం లేదంకుల్"

"అంకుల్" పెంకులెగిరేలా నవ్వసాగాడు శేషయ్య.

"చిన్నప్పటిలా మామయ్యా అనవోయ్, పసందుగా వుంటుంది. అమ్మాయిలు లేరుగా భయపడకు" నవ్వుతున్నాడు శేషయ్య.

ముఖమంతా రక్తచందనం పులిమినట్లు సిగ్గుతో ఎర్రబారింది రాజారావుకు. ఈ పట్నవాస పిలుపులు పల్లెల్లో నకిలీగా తోస్తాయనుకున్నాడు కానీ హైదరాబాద్ నడిబొడ్డున నున్న శేషయ్యకు కూడా పాత పిలుపే ఇష్టమాయె.

"సరే కానివ్వండి. మీ ఇష్టం ఎందుక్కాదనాలి? అలాగే పిలుస్తాను కానీ మామయ్యా ఈ మామిడిచెట్టు ప్రతి సంవత్సరం కోత బాగా ఇస్తుందా?"




"సరేలేవయ్యా, వచ్చిందెందుకు? చెట్టు మీద కోతేమైనా కొంటావా! బడాయి కాకపోతే"

"కాత్యాయనీ కాఫీ అయిందా?" గొంతు ఖంగుమంది.

ఉలిక్కిపడ్డట్టు సర్దుకు కూర్చున్నాడు రాజారావు. తననే తీక్షణంగా గమనిస్తున్నాడు శేషయ్య.

"ఇక చెప్పడంకన్నా ఇదేమేలు" అనుకుంటూ చంద్రం రాసిన జాబందించాడు రాజారావు. అప్పుడు బయటపడ్డాడు శేషయ్య.

"నాకంతా తెలుసు. చంద్రం చెప్పాడు. ఇక్కడి ల్యాండ్ విషయాలు నాకెక్కువగా తెలుసని నీకు కావలసిన వివరాలివ్వమన్నాడు. ప్లాన్ చూస్తావా? అర్జంటు పని మూలాన వెళ్ళినట్టున్నాడు. వీలైతే నిన్ను మరో రోజు వుండమన్నాడు. ప్లాను స్పష్టంగా వుంది. చిన్న సైజువి పది ప్లాట్లు సులభంగా లాగించెయ్యవచ్చు. ఏమోయ్ మరీ అంతలా ఆలోచిస్తున్నావు కాఫీ వచ్చింది చూడు"

"ప్లాను చూపిస్తే బాగుండును" చూస్తావా అని అడిగితే ఎలా" అని ఆలోచనలో మునిగిపోయిన రాజారావు,

"సారీ అత్తయ్యా" అంటూ కాత్యాయని ఇచ్చిన కాఫీ అందుకున్నాడు.

మామిడిచెట్టు నుండి కాయ ఠపీమని రాలింది.

"అయ్యో!" అంటూ పరిగెత్తింది కాత్యాయని కాయవైపు గాభరాగా.

"ఏమిటీ ఈమె మరీ చిన్నపిల్లలా" అనుకోసాగాడు మనసులోనే రాజారావు. కాయ కంటిన మట్టి దులిపేస్తూ కాయను శేషయ్య కందించింది కాత్యాయని.

"ఇది ఈ రోజులో మూడవది" ఇది శేషయ్య లెక్క.

"బాగుంది వరస, మరేం పనిలేనట్లు కాయలు లెక్కపెట్టుకుంటున్నట్లున్నాడు. ఏమైనా రత్నాలా, రాసులా?" అనుకుంటున్నాడు రాజారావు, చిన్ననాడు తాను ఆ మొక్కకై పడిన తాపత్రయం మరచి,

"ఇదిగోనోయ్ ఈ కాయ వేసుకో జేబులో"

ఇబ్బందిగా కదిలాడు రాజారావు.

"ముందు తీసుకోవయ్యా" ప్రేమతో కూడిన ఆజ్ఞ. ఇక పాటించక తప్పలేదు రాజారావుకు.

"ఈ మామిడిచెట్టుంది చూశావూ! దగ్గర దగ్గర పదిహేనేండ్లవుతోంది. లేని ఓపిక తెచ్చుకుని మరీ కాస్తోంది. ఊరందరికీ కడుపునింపే మామిడి తోపులు తగ్గుముఖం పడుతున్నాయి. అయితే మా కడుపుకు ధోకా ఇవ్వదు ఈ చెట్టు."

"తాను రాగానే కోత గురించి అడిగితే నేరుగా విషయంలోకి వచ్చెయ్యమన్న పెద్ద మనిషి కాయ రాలటం అలస్యం మామిడిచెట్టు ఆత్మకథను వినిపించేస్తున్నాడు. "బాబోయ్" అని భయపడసాగాడు రాజారావు.

శేషయ్యకు రాజారావు మౌనం తన వాక్ప్రవాహానికి అడ్డురాదన్నట్లు మళ్ళీ అందుకున్నాడు.

"ఏ సంవత్సరం ఇది మా కడుపు కొట్టలేదు. మేము బదులుగా దాని ముఖాన కొట్టేది కాసిని నీళ్ళే. మనసంతా అమృతం నింపుకుని, నిలువెల్లా తీయదనం నింపుకుని చేతికందిస్తుంది తియ్యటి ఫలాలు ప్రతిఫలాపేక్ష లేకుండా. అందుకేనయ్యా కాయ రాలితే బాధ పరిపక్వం కాని కాయ నేలరాలిందని దిగులు. సరే పచ్చడో, పులిహోరో చేస్తాం. అది వేరే సంగతనుకో. చెట్టున్నన్నాళ్ళూ దాని ఫలభారం దానికే వుండేలా చూడాలి. పూత రాలినా, కాయ రాలినా చెట్టుతల్లి కళ్ళు చెమ్మగిల్లుతూనే వుంటాయి. అంతెందుకు సత్యానందంగారు ముదిమి కుంగదీస్తున్నా ఆ ఇంట్లో కర్రసాయం లేకుండా నడవగలుగుతున్నారంటే ఈ ఇల్లు ... అది ఆయనకిచ్చిన స్ఫూర్తి. ఆ ఇంటి స్థలం కొన్నది మొదలు గృహప్రవేశం దాకా పది సినిమాలకు సరిపడినన్ని రీళ్ళు ఆయన జీవితంలో గిరగిరా తిరిగాయి. ఎన్ని నిద్రకరవైన రాత్రులు ఆ ఇంటికప్పు పడేదాకా అనుభవించాడో నాకు గుర్తే. అయినా బాధపడలేదు. భయపడలేదు. తాను కష్టపడ్డా చంద్రానికి కష్టం లేకుండా వుండాలని తపన పడ్డాడు. చంద్రం ఎలా పెరిగాడో నీకూ తెలుసు. చెట్టుకు ప్రాణముందని చెప్పే శాస్త్రజ్ఞులు ఇంటికి కూడా ప్రాణముంటుందని ఒక్కరూ చెప్పరేం?"

తాను శాస్త్రజ్ఞుడైనట్లు, ఆ ప్రశ్న తనకే గురిపెట్టినట్లు విలవిలలాడాడు రాజారావు.

"సరే నా సణుగుడు నీకు తెలియంది కాదుగానీ, ప్లాను క్లియర్‌గా వుంది. రిజిస్ట్రేషను వగైరాలు చంద్రానికి జాబు రాయి. నేను సత్యానందానికి నచ్చచెప్పానులే. ఆయనకేం అభ్యంతరం లేదు. "తానెప్పుడో చెట్టుమీదే పరిపక్వమైన మామిడి పండులాంటి వాడినని, రాలడానికి సిద్ధంగా వున్న తనకు నచ్చచెప్పవలసిన బరువు, శ్రమ ఎవరికీ ఇవ్వనని" సూటిగా చెప్పేశారు.

రాజారావుకు సత్యానందం మాస్టారు తెచ్చిన కమ్మని పెరుగు, అన్నపూర్ణమ్మ ఆప్యాయంగా వడ్డించిన ముద్దపప్పు, నెయ్యి కలిపిన ఆవకాయ కడుపులో కవ్వంపెట్టి తిప్పినట్లుగా వుంది. తామెంత కమర్షియల్‌గా కాదు, మెర్సిలెస్‌గా తయారయ్యామో అని తనను తాను ఫీడ్ బ్యాక్ చేసుకునేలోగా మరో కాయ రాలింది చెట్టు నుండి. ఈసారి రాజారావే పరిగెట్టాడు కాయ వైపు. చెట్టువైపొకసారి పైదాకా చూశాడు. భారమే కావచ్చు. కాయలను బిగబట్టుకుని తలలూపుతున్నాయి మామిడి కొమ్మలు. ఒక వూపు వూగి విదల్చిపారేయలేకనా?!

"ధరణికి గిరి భారమా? గిరికి తరువు భారమా? తరువుకు కాయ భారమా? కనీ పెంచే తల్లికి పిల్ల భారమా" కాదు పిల్లకే తల్లి భారం ఏ అవకాశమైనా క్యాష్ చేసుకోవాలనుకునే పిల్లలు నేడు పుడుతూనే క్యారు క్యారు మనడం మానేసి క్యాష్, క్యాష్ అంటారేమో! "శేషయ్య చెప్పిన చెట్టుకథకు తాను ముగింపు ఆలోచిస్తున్నానా?" రాజారావులోని 'మనిషి' మేల్కొన్నాడు. సత్యానందంగారికి నీడనిచ్చే ఇంటిపై తమకేమిటి ఆశ? అధికారం! శేషయ్యగారు మామిడిచెట్టును ప్రేమించినంతగా సత్యానందంగారు తనను, చంద్రాన్ని ప్రేమించారు. అదే ప్రేమను రంగరించి మనిషిగా ఎదగడానికి దోహద పడ్డారు" మరిక ఆలోచించలేకపోయాడు రాజారావు.


చంద్రం ఇల్లు చేరేటప్పటికి మరో రెండు రోజులు గడిచాయి. ప్రస్తుతానికి ఇల్లు కొనే ఆలోచన లేదని సత్యానందం మాస్టారుగారికి మానసిక క్షోభ కలిగించినందుకు క్షమించమని రాజారావు రాసిన జాబు చంద్రానికి ఎదురయింది.

"ఛ మంచి బేరం పోగొట్టాడు ఈ నాన్న. విసుగ్గా తండ్రి దగ్గరకు వెళ్ళబోయాడు. అంతలో సత్యానందమే కొడుకు దగ్గరకొచ్చి ఓ కవరందించాడు. ఇల్లు తనపేర పవర్ ఆఫ్ అటార్నీ పత్రాలు , అవాక్కయాడు చంద్రం.

"అడుగడుగునా నా సంతకం కొరకు చూడక్కరలేదు. ఈ పద్ధతయితే నీకు వెసులుబాటుగా వుంటుంది. నిర్ణయాలు త్వరితంగా తీసుకోవచ్చు. అన్ని లావాదేవీలు అయ్యాక రిజిస్ట్రేషను సంతకం పెడతాలే. పరిష్కారం నీవే నిర్ణయించుకో. నీ నిర్ణయానికి నేను, మీ అమ్మ అడ్డు రాము"

"ఇప్పుడు నిర్ణయం తనదా! ఈ ఇంటిపై అధికారం నాకు దత్తతయిందా? నిర్ణయం తనదే! అయితే మరి తనకు పరిపక్వం, ఇంకా రాలేదు కదూ!" ఆలోచనలో పడ్డాడు చంద్రం.

❋



## మా చెల్లికి తెలియదు!

కరిష్మా గర్భవతని వార్తలు రాగానే 'అదంతా ఒట్టిదే. మా అక్క గర్భవతి కానే కాదంటూ" కోతలు కూసింది కరీనాకపూర్. కానీ ఆమె ఆ మాట చెప్పిన కొన్నాళ్ళకే కరిష్మా 'నేను తల్లిని కాబోతున్నానంటూ' ప్రకటించింది. 'మరి నీ చెల్లెలు కాదందెందుకు?' అనడిగితే "పాపం! బెబోకి తెలియక అలా చెప్పింది. షడన్‌గా చెప్పి సర్‌ప్రైజ్ చేద్దామని ఆమెకి తెలియజేయలేదు. దాంతో ఆమె ఒట్టిదేనంటూ మీ ముందు చెప్పింది. తర్వాత నా దగ్గరకొచ్చి చాలా ఫీలయ్యిందిలెండి" అంటూ చెల్లి చేసిన తప్పుని సరిదిద్దబోయింది. కానీ గర్భం ఉంచుకునే విషయమై ఏదో గొడవ జరిగిందనీ, దానివల్లనే కాదని కొందరూ, అవునని కొందరూ చెప్పారన్నది ఆ ఇంటి పనిమనుషుల ఉవాచ.